ఘనంగా ఉగాది వేడుక

● క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని ఆశీర్వదించిన వేద బ్రాహ్మణులు

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి ఆశీర్వచనం అందజేస్తున్న వేద బ్రాహ్మణులు

మేళ్లచెర్వు వేంకటేశ్వరాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న అర్చకులు

సూర్యాపేట టౌన్, మార్చి 30: ఉగాది పండుగను ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి కొత్త కుండను పూజించి షడ్రుచుల ఉగాది పచ్చడిని తయారు చేసి సేవించారు. ఇష్ట దైవాల ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకను ఘనంగా నిర్వహించారు. జగదీశ్‌రెడ్డి స్వయంగా ఉగాది పచ్చడి తయారు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రానికి చెందిన వేద బ్రాహ్మణులు జగదీశ్‌రెడ్డిని కలిసి ఆశీర్వచనాలు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు క్యాంపు కార్యాలయానికి చేరుకొని మాజీ మంత్రికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన పాలకులకు రావాలని, ప్రభుత్వం పట్టించుకోకున్నా ప్రకృతి కరుణించాలని ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులతో పాటు అన్ని రంగాల ప్రజలు అభివృద్ధిలో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఉప్పల ఆనంద్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మొరిశెట్టి శ్రీనివాస్, ఆకుల లవకుశ, గండూరి కృపాకర్, బావుసింగ్, తాహేర్, రియాజ్, సవరాల సత్యనారాయణ, కెక్కిరేణి నాగయ్య, బైరు వెంకన్న, జీడి భిక్షం, నెమ్మాది భిక్షం, కొణతం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం, వేదాంత భజన మందిరంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణంలో జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయా ఆలయాల ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, దరూరి సింగారాచార్యులు పంచాంగ శ్రవణం వినిపించారు. బీఆర్ఎస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, పుట్ట కిశోర్, గొండ్రాల అశోక్, మొరిశెట్టి శ్రీనివాస్, సవరాల సత్యనారాయణ, భజన మందిరం అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు: ఉగాది సందర్భంగా మేళ్లచెర్వు వేంకటేశ్వరాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు.

పాలకవీడు: మండల పరిధిలోని పలు దేవాలయాల్లో పూజారులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

నేరేడుచర్ల: స్థానిక కోదండ రామాలయం, అన్నపూర్ణ విశ్వేశ్వరాలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించారు.

గరిడేపల్లి: మండల పరిధిలోని కాచవారిగూడెం గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి, శ్రీరామలింగేశ్వర సీతారామచంద్రస్వామి ఆలయాల్లో పంచాంగ శ్రవణం చేశారు.

కోదాడ టౌన్: కోదాడ పబ్లిక్ క్లబ్‌లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు గాయం పట్టాభిరెడ్డి, సెక్రటరీ బొల్లు రాంబాబు, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి పాత గ్రామంలో పాత బస్తీ యూత్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు.

నేరేడుచర్ల కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న అర్చకులు

'మత సామరస్యానికి ప్రతీక రంజాన్'

ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి తదితరులు

తిరుమలగిరి, మార్చి 30: రంజాన్ మత సామరస్యానికి ప్రతీక అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పాత గ్రామం మసీదులో ముస్లింలకు ఆయన ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సతీశ్‌కుమార్, నాయకులు నరోత్తంరెడ్డి, నాని, రవీందర్, సురేందర్, కందుకూరి బాబు, షకీల్, పాషా, యాకూబ్‌నాయక్, దూపటి రవీందర్, రామ్మూర్తి, త్రిశూల్ పాల్గొన్నారు.

రాధాకృష్ణమూర్తికి ఉగాది పురస్కారం



రాధాకృష్ణమూర్తిని సన్మానిస్తున్న శైలజా రామయ్యర్, శ్రీధర్

మేళ్లచెర్వు, మార్చి 30: మేళ్లచెర్వులోని శ్రీరామ మందిరం అర్చకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మను ఉగాది పురస్కారం వరించింది. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ ఆయనను ఘనంగా సన్మానించి పురస్కారం అందజేశారు. శ్రీమాతా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 76 మహా ఛండీయాగాలు, కోటి గాయత్రి యాగం చేసినందుకు గానూ ఆయన పురస్కారం అందుకున్నారు.

సీపీఎం కార్యాలయానికి కాంగ్రెస్ ఫ్లెక్సీ

● ఇరువర్గాల ఘర్షణ

మోతె, మార్చి 30: మండలంలోని రావిపహాడ్ గ్రామంలో సీపీఎం కార్యాలయానికి కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది.హుజూర్‌నగర్‌లో సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ రావిపహాడ్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం సీపీఎం కార్యాలయానికి ఫ్లెక్సీ కట్టారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఎం కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి చేరుకొని నిరసన తెలియజేశారు. ఈ క్రమంలోనే డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగుమధుపై కాంగ్రెస్ కార్యకర్త తండు సతీశ్ మరికొందరూ దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరువర్గాల నడుమ వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం మండల కమిటీ సభ్యుడు సోమగాని మల్లయ్య, గ్రామ కార్యదర్శి ఎర్రబోయిన మల్సూర్ మాట్లాడుతూ సీపీఎం కార్యాలయంపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయడమే కాకుండా ఇదేంటని ప్రశ్నించిన కార్యకర్తపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడారని అన్నారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ వారు అధికార పార్టీకే వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.

హామీలపై ప్రశ్నిస్తారనే ముందస్తు అరెస్టులు

● మాజీ జడ్పీటీసీ సైదిరెడ్డి



పాలకవీడు పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 30: హామీలపై ప్రశ్నిస్తారనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేయించిందని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు కొప్పుల సైదిరెడ్డి ఆరోపించారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సభ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా ప్రశ్నిస్తున్న వారిని, ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టులు చేయిస్తూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. కాగా, మండలంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన వారిలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ములకలపల్లి రాంబాబు, సీపీఎం నాయకులు పల్లె వెంకటరెడ్డి, శీలం శ్రీను, పోసనబోయిన హుస్సేన్, బీజేపీ నాయకుడు అంబాల నరేశ్ తదితరులు ఉన్నారు.

మఠంపల్లి: హుజూర్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో మఠంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కుందూరు వెంకటరెడ్డి, కొమ్ము కరుణ సైదులు, కోలాహలం లక్ష్మీనరసింహరాజు, పఠాన్ హఫీజ్‌ఖాన్, గుండెపంగు కృష్ణవేణి నరేశ్, ఇరిగెల వెంకటరెడ్డి, శివారెడ్డి, పిండిప్రోలు రామచంద్రయ్య, రాజీవ్, మట్టయ్య తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

పాలకవీడు: సీఎం పర్యటన సందర్భంగా ఆదివారం పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పెరుమాళ్ల సతీశ్, భూక్యా రాజశేఖర్, బాబు, నగేశ్, వెంకన్న, వీరబాబు, హరి, కోటేశ్, బీజేపీ నాయకులు నరీనాయక్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, మంద చినలాజర్ అరెస్టయిన వారిలో ఉన్నారు.

అనంతగిరి: మండలంలో బీఆర్ఎస్ నాయకులను ఆదివారం ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా బోస్, బీఆర్ఎస్ నాయకులు ఏడుకొండలు, పూర్ణచంద్రరావు తదితరులు ఉన్నారు.

అర్వపల్లి: మండలంలో అరెస్టుయిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, అర్వపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు కట్టెల మల్లేశ్, నాయకులు సుంకరి వెంకన్న, బైరబోయిన సురేశ్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు కేలోతు రవీందర్‌నాయక్, అంకిరెడ్డి సందీప్, సాయిని, లక్ష్మణ్, బింగి సాయి ఉన్నారు.

మద్దిరాల: సీఎం పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మండల నాయకుడు గుండ్ల నాగేందర్, తొనుకునూరి రమేశ్, గుండ్ల నరేశ్, గుండ్ల మహేందర్, నరేశ్, చరణ్, నాని, గోల్కొండ మల్లేశ్ ఉన్నారు.

గరిడేపల్లి: మండలంలో సీపీఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, నాయకులు సుందరి వీరరాఘవయ్య, బోయిళ్ల అర్జున్, దోసపాటి సుధాకర్ అరెస్టయిన వారిలో ఉన్నారు.

నేరేడుచర్ల: మండలంలో బీఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్, ఇంజమూరి రాజేశ్, చిట్యాల శ్రీనును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

హుజూర్‌నగర్ రూరల్: పోలీసుల అదుపులో వివిధ పార్టీల నాయకులు

అనంతగిరి: పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

మద్దిరాల: పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సీపీఎం నాయకులు

మేళ్లచెర్వు: సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులుతో పాటు పలువురిని స్టేషన్‌కు తరలించిన పోలీసులు

బలహీన వర్గాల కడుపు నింపేందుకే సన్నబియ్యం పంపిణీ

● మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సభలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నేరేడుచర్ల, మార్చి 30: బలహీన వర్గాల ప్రజల కడుపు నింపేందుకే సన్నబియ్యం పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్‌లో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పథకం ప్రారంభోత్సవానికి తన నియోజకవర్గమే కేంద్రం కావడం గర్వకారణంగా ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా దొడ్డు రకం బియ్యం ఇస్తున్నా ఉపయోగం లేకుండా పోయిందని, లబ్ధిదారులు అనేక మంది తినలేక బయట విక్రయిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఈ పథకంపై రూ.10,665 కోట్లు ఖర్చు పెట్టినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో దొడ్డు రకం బియ్యం బదులు సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. రేషన్ కార్డుల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని, త్వరలో అర్హులందరికీ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాగా, హుజూర్‌నగర్‌కు అగ్రికల్చర్ కళాశాల, జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయం మంజూరయ్యాయని.. కోదాడ నియోజకవర్గంలో వాటిని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రి ఉత్తమ్ కోరారు. తదనంతరం సీఎం తన ప్రసంగంలో అగ్రికల్చర్ కళాశాల కేటాయిస్తామని, మిగిలినవి తదనంతరం పరిశీలిస్తామని ప్రకటించారు. సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, ఎమ్మెల్యేలు పద్మావతి, బత్తుల లక్ష్మారెడ్డి, మందుల సామేల్, వేముల వీరేశం, బీర్ల అయిలయ్య, బాలునాయక్, అనిల్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌యాదవ్, ఎంపీలు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బలరాంనాయక్, డాక్టర్ మల్లు రవి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాల్, వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ, సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

'సేవా కార్యక్రమాల్లో వాసవీ క్లబ్ ముందంజ'

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాచకొండ విజయలక్ష్మి

సూర్యాపేట టౌన్, మార్చి 30: సామాజిక సేవా కార్యక్రమాల్లో వాసవీ క్లబ్‌లు ముందంజలో ఉండాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ 104ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద వాసవీ యూత్ క్లబ్ అధ్యక్షుడు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఆమె ప్రారంభించి మజ్జిగ, అల్పాహారం పంపిణీ చేసి మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి వాసవీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీధర్, శ్రీకాంత్, బిక్కుమళ్ల కృష్ణ, వెంపటి శబరీనాథ్, యామా సంతోశ్, గుమ్మడవెల్లి శ్యామ్ సుందర్, తోట శ్యాంప్రసాద్, శింగిరికొండ రవీందర్, రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, గుండా శ్రీధర్, మిర్యాల సుధాకర్, మిట్టపల్లి రమేశ్, గుమ్మడవెల్లి కృష్ణ, బెలిదె అశోక్, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

'ఐటీ హబ్‌ను పునరుద్ధరించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న పంతంగి వీరస్వామిగౌడ్

సూర్యాపేట టౌన్, మార్చి 30: సూర్యాపేటలో ఐటీ హబ్, ఇండస్ట్రియల్ పార్కును పునరుద్ధరించాలని జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘం అధ్యక్షుడు పంతంగి వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాత కలెక్టరేట్‌లో ఐటీ హబ్‌ను ప్రారంభించిందని, ప్రభుత్వం మారడంతో ఐటీ హబ్‌ను గాలికొదిలేశారని విమర్శించారు. ఇప్పటికైనా తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, దేవత్ కిషన్‌నాయక్, వెన్న శ్రీనివాస్ రెడ్డి,పాల సైదులు, ఖమ్మంపాటి అంజయ్య, అయితగాని మల్లయ్య, ఆకుల మారయ్య, పట్టేటి కిరణ్, మాదిరెడ్డి గోపాల్‌రెడ్డి, బానోతు జానీనాయక్, వెంకన్న, రాపర్తి జానయ్య, యాదగిరిరెడ్డి, నర్సయ్య, సారగండ్ల కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

● బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగయ్య

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగయ్య, న్యాయవాదులు

సూర్యాపేట టౌన్, మార్చి 30: హోరాహోరీగా సాగిన సూర్యాపేట బార్ అసోసియేషన్ ఎన్నికల్లో న్యాయం గెలిచిందని సూర్యాపేట బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు కొంపెల్లి లింగయ్య అన్నారు. ఇటీవల అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన సీనియర్ న్యాయవాదులతో కలిసి ఆదివారం పట్టణంలోని జ్యోతిబా పూలే, మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అన్ని వర్గాలకు చెందిన అభ్యర్థులు విజేతలుగా నిలిచారని, దీంతో సామాజిక న్యాయం దక్కిందని అన్నారు. బడుగు, బలహీన వర్గానికి చెందిన తనను ఆదరించి అధ్యక్షుడిగా గెలిపించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తన గెలుపులో ప్రధాన భూమిక పోషించారని గుర్తుచేశారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో కోర్టుకు 8 ఎకరాల స్థలాన్ని కేటాయించడమే కాకుండా కోర్టులో వివిధ అభివృద్ధి పనులకు సహకరించడం తన ఎన్నికకు ఎంతో ఉపకరించిందన్నారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సీనియర్ న్యాయవాదుల సహకారంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నల్లగుంట్ల అయోధ్య, గొండ్రాల అశోక్, తలమల్ల హసేన్, జేసీ.మౌళి, మీసాల శ్రీనివాస్, అనుముల పురి సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్‌లో కబడ్డీ పోటీలు

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఆత్మకూర్.ఎస్, మార్చి 30: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం ఆత్మకూర్.ఎస్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక యువత ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, కాకి కృపాకర్‌రెడ్డి, పంది రామిరెడ్డి, జలగం మల్లేశ్‌గౌడ్, కసగాని బ్రహ్మంగౌడ్, కసగాని లింగయ్యగౌడ్, ఆవుల సింహాద్రి, మిర్యాల లింగారెడ్డి పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

నిడమనూరు, మార్చి 30 : ఉగాది పండుగ కోసం పుట్టింటికి వచ్చిన వివాహిత అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కనగల్ మండలం అమ్మగూడెం గ్రామానికి చెందిన కొండ శ్రావణి (22) ఉగాది పండుగ కోసం మండలంలోని గుంటుక గూడెంలోని పుట్టింటికి శనివారం వచ్చింది. రాత్రి 11 గంటల సమయంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటికి వెళ్లింది. తిరిగి ఇంటికి రాక పోవడంతో ఆమె తండ్రి కూరపాటి వెంకన్న చుట్టుపక్కల, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో ఆదివారం ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు.

ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం

నేరేడుచర్ల, మార్చి 30: ఇటీవల ఎన్నికైన నేరేడుచర్ల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ గవర్నర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పాత్రికేయులు సమాజంలోని సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి మార్గం చూపుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వామి, శంకర్, నిర్వాహకులు శ్రీనివాసరావు, వాసంతి, లక్ష్మణ్, లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు.

సాగర్ ఎడమ కాల్వలో యువకుడి గల్లంతు

నిడమనూరు, మార్చి 30 : నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాల్వలో యువకుడు గల్లంతైన ఘటన మండలంలోని ముప్పారం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడు రాష్ట్రానికి చెందిన డి.పచాయప్పన్, విఘ్నేశ్‌తో పాటు మరికొందరు ముప్పారం గ్రామంలో ఉంటూ వరి కోత యంత్రం నడుపుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం వరి కోత పనుల నుంచి వచ్చిన పచాయప్పన్, అంబారసన్ కాళ్లు చేతులు కడుక్కునేందుకు ఎడమ కాల్వలోకి దిగారు. పచాయప్పన్ ప్రమాదవశాత్తు కాలుజారి కాల్వలో పడిపోయి నీటి ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయాడు. అంబారసన్ కాల్వలోకి దూకి అతడిని కాపాడేందుకు యత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు.

క్రీడా పోటీలు ప్రారంభం

గుర్రంపోడ్, మార్చి 30: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ 8వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలను ఆదివారం మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు తగుళ్ల సర్వయ్య, జాల చిన్న సత్తయ్య యాదవ్, షేక్ సయ్యద్‌మియా, పగిళ్ల లాలయ్య, కుప్ప అమరేందర్, చాడ చక్రవర్తి పాల్గొన్నారు.

చివ్వెంలలో పాస్టర్ల శాంతి ర్యాలీ

శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు

చివ్వెంల, మార్చి 30: ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని మండల కేంద్రం చివ్వెంలలో పాస్టర్లు ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రకృతి పానీయాలతో ఆరోగ్యం : మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

రామగిరి, మార్చి 30 : ప్రకృతి పానీయాలు సేవించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని మాజీ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను పురస్కరించుకొని టీఎస్‌యూటీఎఫ్, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గడియారం సెంటర్‌లో ఆదివారం 'ప్రకృతి పానీయాలు సేవిద్దాం – శీతల పానీయాలు మానేద్దాం' నినాదంతో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలో లభించే కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మజ్జిగ వంటివి తాగడం వల్ల శరీరాన్ని చల్లబర్చి ఆరోగ్యాన్ని కాపాడుతాయన్నారు. ఉగాది పచ్చడిలో ఉండే షడ్రుచుల వల్ల మన ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ